@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | ఆదివారం 31, డిసెంబర్ 2023 | పేజీలు: 04



## మూసేసిన బడులను
# తెరిపించండి

**చదువు కోసం పట్టణాలకు వెళ్లే పరిస్థితి రావొద్దు..**

- డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియమించండి
- ఉమ్మడి జిల్లాకో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం..
- విద్యాశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక నిర్ణయం



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్30:

తెలంగాణలోని పంచాయతీల్లో బడి ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బడిలేని గ్రామం ఉండరాదని అన్నారు. రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారుమూల తాండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందే. ఏ ఒక్క బాలబాలికలు చదువు కోసం ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలను తెరిపించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలోమూసేసిన మిగతా 2లో..



## మదర్ థెరిస్సా విగ్రహాన్ని ఆవిష్కరించిన
# ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ప్రతీ ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలి..**

విద్యార్థులు మదర్ థెరీసాను ఆదర్శంగా తీసుకోవాలన్న ఎమ్మెల్యే

చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భారత్ డిసెంబర్ 30:

అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా విగ్రహావిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. ఈ సందర్భంగా గత 15 సంవత్సరాల క్రితం తన సొంత నిధులతో ఇప్పించిన మదర్ థెరిసా విగ్రహాన్ని గత పాలకులు ఆవిష్కరించలేదు మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ మిగతా 2లో..




## మేడారం జాతరకు జాతీయ హోదా
# కల్పించాలి

- గిరిజన వర్సిటీ ఏర్పాటుతో ఎంతో మేలు
- సమ్మక్కసారక్క గద్దెలను దర్శించుకున్న కవిత

నేటి ఫోకస్ న్యూస్, ములుగు-డిసెంబర్30:

మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను శనివారం కవిత దర్శించుకున్నారు. అమ్మవార్ల గద్దెల వద్ద బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, పూజారులు కవిత ఘనస్వాగతం పలికారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్, బీఆర్ఎస్ నాయకురాలు మిగతా 2లో..





## ప్రజాపాలన దఖాస్తుల అమ్మకాలపై
# సీఎం సీరియస్

అవసరమైనన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్30:

ప్రజాపాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకోవాలనుకునేవారికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని దరఖాస్తులను అందుబాటు లో ఉంచాల్సిందే నని అధికారులను ఆదేశించారు. మిగతా 2లో..



## రాజీనామా వార్తలు
# అబద్ధం

- నిరాధారణ వార్తలు ప్రచారం చేయొద్దన్న తమిళిసై

2

## న్యూ ఇయర్ వేడుకలపై నజర్

2



## టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీవరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు బోర్డ్ ఆఫ్ సెకండరీ మిగతా 2లో..

## విద్యుత్ సంస్థలను నిండా ముంచిన
# బీఆర్ఎస్



**డిస్కంలకు 28వేలకోట్ల అప్పులు**

- భద్రాద్రి, యాదాద్రిల పేరుతో 50వేల కోట్లు
- సింగరేణికి 19వేల కోట్ల అప్పులు
- శ్వేతపత్రాల ద్వారా వివరించే యత్నం చేశాం
- భద్రాద్రి ప్లాంట్‌ను పరిశీలించిన భట్టి

నేటి ఫోకస్ న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం-డిసెంబర్30:

విద్యుత్ సెక్టార్‌ను గత ప్రభుత్వం అప్పుల ఊబిగా మార్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోమారు విమర్శించారు. ఉన్న లెక్కలను తాము నిగ్గు తేలుస్తతున్నామని అన్నా రు. భద్రాచలం పవర్ ప్లాంట్ ను ఆయన శనివారం పరిశీలిం చారు. బీటీపీఎస్‌ను పరిశీలించడానికి, అవగాహన చేసుకోవడానికి, రివ్యూ రూపేనా తెలుసు కున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అనంతం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని శాఖలలో అందివచ్చిన కాడికి అప్పులు చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.81514 కోట్ల అప్పులు చేసిందన్నారు. ప్రభుత్వం నుండి డిస్కంలకు రూ.28000 కోట్ల బకాయి పడి ఉన్నామన్నారు. తాము ఉంటేనే కరెంట్ సాధ్యం అని చెప్పిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిందన్నారు. విద్యుత్ కొనడానికి 30 వేలకోట్ల రూపాయల 59580 కోట్ల పవర్ పరిచేజ్ మీద అప్పు చేసిందన్నారు. రాష్ట్ర విబజన నాటికి రూ.7250 కోట్ల బకాయి మాత్రమే ఉందన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్‌కు మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పారకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596

## మదర్ థెరిస్సా విగ్రహావిష్కరించిన
# ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ







(మొదటి పేజీ తరువాయి..)

విషయాన్ని గుర్తు చేసుకొని కళాశాల యజమానియాంతో మాట్లాడి మదర్ థెరిస్సా విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆవిష్కరించడం జరిగినది. తధానంతరము అక్కడ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశానికి సమాజానికి సేవ చేసిన వనిత గొప్ప సేవా గుణాలు కలిగిన మదర్ థెరిసా అని వారి పేరుతో ఎప్పటికీ కలకత్తాలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేశారు. కానీ ఇప్పటి సమాజంలో సేవా కార్యక్రమాలు చేసే వారు తక్కువగా ఉంటారు. కానీ మదర్ థెరిస్సా మాతృమూర్తి చేసే సేవ ఎంత అంటే కుష్టు రోగములకు మరియు బాగా బలహీనంగా ఉన్న పిల్లలకు టీబీ రోగస్థులకు వారి నిరాశలైన నిశాసులైన కిందిస్థాయి బీద బడుగు బలహీన ప్రజలకు హక్కున తీసుకొని సేవ చేసిన గొప్ప వ్యక్తి మదర్ థెరిస్సా అని చెప్పారు. అదేవిధంగా నేను విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రి, లేనిటి అనాథాశ్రమం దగ్గర తానా సొంత నిధులతో మదర్ థెరిస్సా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు ముఖ్యంగా విద్యాసంస్థల మదర్ తెరిసా విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గల కారణం ఏమనగా కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లి సేవ గుణము కలిగే విధంగా వారిలో మార్పు రావాలని ఏర్పాటు చేశానని అన్నారు. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులు వారి భవిష్యత్తు ఏ దారికి వెళ్లాలి వారి యొక్క గమ్యం ఏది అని సూచిక బోర్డు ఇక్కడనే ఎంచుకుంటారు అని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ కళాశాలలోనే ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు చదువుకున్నారని వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారికి దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించాలని మూడు నెలల రోజుల్లోనే కొత్త భవనము సాంక్షన్ చేయించి కట్టించడము జరిగిందని తెలియజేశారు. ఇప్పుడు కూడా ఇక్కడ శిదల వ్యవస్థకు చేరిన పాత భవనాలను ఒక సంవత్సరం కాలంలో నూతన భవనాలు కట్టే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా కళాశాలలో కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తానని విద్యార్థులతో తెలియజేయడం జరిగినది. తధానంతరము కళాశాల అధ్యాపకులు విద్యార్థుల కోరిక మేరకు అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ చెక్కుడు అనురాధ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసికళాశాల విద్యార్థులకు మిఠాయిలు పంచినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుదేవా రెడ్డి కౌన్సిలర్ గౌరీ శంకర్, సుజాత,సంధ్య, తెలంగాణ ఉద్యమ నాయకుడు రాజేందర్, మహిళా నాయకురాలు సుశీల, వినోద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# మూసేసిన బడులను తెరిపించండి

(మొదటి పేజీ తరువాయి..)



పాఠశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి. సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణలో బడి లేని పంచాయతీ ఉండొద్దన్నారు. ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందేనని రేవంత్రెడ్డి ఆదేశించారు. దీనికోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీకి చర్యలను తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డిఎస్సీ నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు, మన బడి కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలల్లో ఉన్న అవాంతరాలపై దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బదిలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. విద్యాలయాలకు విద్యుత్తు బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ సూచనలను చేశారు. విద్యాలయాలకు వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు చేయడంపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయడానికి ఉన్న మార్గాల గురించి అధికారులను తగిన ఆదేశాలను జారీ చేశారు. రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రకటించారు. విద్యాశాఖకు చెందిన పలు అంశాలపై నేడు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రో.లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యా శాఖ దేవసేన, సీఎంఓ అధికారులు శేషాద్రి, షా-నవాజ్ కాసీం తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నైపుణ్యంగల ఉద్యోగాలను సాధించే విధంగా ఈ స్కిల్ యూనివర్సిటీలు ఉండాలని అన్నారు. వీటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘకాల కోర్సులను ప్రవేశ పెట్టాలని పేర్కొన్నారు. ఈ విషయంలో గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ఈ విధమైన స్కిల్ యూనివర్సిటీలని అధ్యయనం చేయాలని సూచించారు. కొడంగల్ నియోజక వర్గంతో పాటు తొమ్మిది జిల్లాల్లో ఈ స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకు గాను, విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటీ వేసి తగు ప్రతిపాదనలను సమర్పించాలని సీఎస్‌ను ఆదేశించారు.

## రాజీనామా వార్తలు
# అబద్ధం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్30:

తెలంగాణ గవర్నర్‌గా తాను సంతోషంగా ఉన్నానని గవర్నర్‌గా రాజీనామా చేసున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని తమిళిసై సౌందర్ రాజన్ స్పష్టం చేశారు. నిరాధారమైన వార్తలను ప్రచారం చేయొద్దు అని గవర్నర్ హెచ్చరించారు. ఏదైనా నిర్ణయం ఉంటే అన్ని విషయాలు తెలియజేస్తానని? రాజకీయాలు అనేవి తన కుటుంబ నేపథ్యంలోనే ఉన్నాయని ఆమె వివరించారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ? వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ కోసమే హస్తినకు వెళ్లారనే వార్తలు జోరందుకున్నాయి. తమిళిసై సౌందరరాజన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారనీ, సొంత రాష్ట్రం తమిళనాడు నుంచి ఆమె పోటీ చేసేందుకు సిద్ధమయ్యారనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఈ వార్తలన్నీ అవాస్తవాలని తమిళిసై స్పష్టం చేశారు.

# విద్యుత్ సంస్థలను నిండా ముంచిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి..)

రూ.50,000 కోట్ల అప్పు ఉందన్నారు. వాస్తవాలు అన్నీ కూడా అసెంబ్లీలో శ్వేతపత్రం ద్వారా విడుదల చేశామన్నారు. అప్పుల నుంచి విముక్తులై గాడిలో పెట్టడానికి నిరంతరం శ్రమిస్తున్నామని, సమీక్షిస్తున్నామని ,గట్టెక్కే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇవన్నీ గాలి లెక్కలు కాదని చెప్పుకొచ్చారు. ఉన్నరికార్డ్స్ ప్రకారం అందిస్తున్నట్లు తెలిపారు. పవర్ సెక్టార్‌ను గత ప్రభుత్వం పీకలదాకా ముంచేయగా.. ఈ ప్రభుత్వం ఈ అప్పుల నుంచి బయటపడటానికి ప్రయత్నం చేస్తుందన్నారు. బీటీపీఎస్ సూపర్ క్రిటికల్ టెక్నాలజీ వాడుకొని పర్యావరణానికి హని కలుగకుండా మేధావుల సూచనల మేరకు ముందుకు వెళ్తామన్నారు. ఇప్పుడున్న బీటీపీఎస్ వలన చాలా ఇబ్బందులు ఉన్నాయని...దీనిని అధిగమించే ప్రయత్నం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రతి శాఖను అప్పుల్లో ముంచిందని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ కొనుగోలు కోసం భారీగా అప్పులు చేసి వెళ్లారని మండిపడ్డారు. ప్రస్తుతం విద్యుత్ కొనుగోలు కింద రూ.59,580 కోట్ల బకాయిలు పెండింగ్ ఉన్నాయన్నారు. 'భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ , యాదాద్రి పవర్ స్టేషన్ పెడుతున్నామంటూ భారీగా అప్పులు చేశారు. రాష్ట్రాన్ని భయంకరమైన స్థితికి తెచ్చారు. అందుకే అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల చేసి కొంత మేర వాస్తవాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఓ ప్రణాళిక, ముందుచూపుతో అడుగులు వేయాల్సి ఉంది. ప్రతి శాఖలోనూ తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నాం. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల వద్దకు వెళ్లి పరిస్థితులు తెలుసుకుంటున్నామని తెలిపారు. తమతోనే కరెంట్ అని చెప్పి గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖను అప్పుల్లోకి నెట్టారని సింగరేణికి రూ.19 వేల కోట్లు బకాయి పడ్డారని భట్టి తెలిపారు. అన్ని ప్రాజెక్టులను సందర్శించి వాటిపై సమగ్ర సమాచారం సేకరించి ప్రజల ముందుకు తెస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.81,514 కోట్ల అప్పులు చేసిందని, ప్రభుత్వం నుంచి డిస్కంలకు రూ.28 వేల కోట్ల బకాయి పడి ఉన్నామని వివరించారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు రూ.50 వేల కోట్ల అప్పు ఉందని అన్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సూపర్ క్రిటికల్ టెక్నాలజీ వాడుకొని పర్యావరణానికి హాని కలగకుండా నిపుణుల సూచనలతో ముందుకు వెళ్తామన్నారు.

## ప్రజాపాలన దఖాస్తుల అమ్మకాలపై
# సీఎం సీరియస్

(మొదటి పేజీ తరువాయి..)

రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావద్దని, పాత లబ్దిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ది పొందని వారు, కొత్తగా లబ్ది పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని సీఎం అన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావద్దని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన గ్రామసభలు, దరఖాస్తుల వివరాలు, ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానం, ప్రజల్లో స్పందనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల కొరత లేకుండా అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన క్యాంపుల్లో దరఖాస్తు దారులకు తాగునీరు, సరైన నీడ కోసం టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు మరోసారి స్పష్టంగా సూచించారు.

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

ఎడ్యూకేషన్ డైరెక్టర్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు. 18న ఫస్ట్ లాంగ్వేజ్, 19న సెకండ్ లాంగ్వేజ్, 21న ఇంగ్లిష్, 23న మ్యాథ్స్, 26న సైన్స్ మొదటి పేపర్, 28న సైన్స్ రెండవ పేపర్, 30న సోషల్ స్టడీస్, 1వ తేదీన ఒకేషనల్ కోర్సువారికి సంస్కృతం, ఆరబిక్ మొదటి పేపర్, 2న రెండవ పేపర్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-డిసెంబర్30:

దేశరాజధాని ఢిల్లీని పొగమంచు కప్పుకుంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో మంచు ప్రభావంతో అనేక రైళ్లు, విమానాలు రద్దు అయ్యాయి. దీంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. శనివారం అత్యల్పంగా 10.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దట్టమైన పొగమంచు కారణంగా భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. 'పంజాబ్, హరియాణా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లకు హై అలర్ట్. డ్రైవింగ్ చేసేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. పొగమంచు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది' అని ఐఎండీ ఎక్స్ లో పోస్ట్ చేసింది. రైళ్లు, విమానాలను రద్దు చేయడమే కాకుండా కొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 8.30 వరకు పరిస్థితులు అనుకూలించక పోవడంతో 80కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. కఠినమైన పరిస్థితులనడుమే రాజధానిలోని కర్తవ్య మార్గంలో గణతంత్ర దినోత్సవ పరేడ్ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

# 80 కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్30:

ఇప్పటివరకు మహాలక్ష్మి పథకం ద్వారా 6 కోట్ల మహిళలు ప్రయాణించారని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ సంస్థను కాపాడుకోవడం, కార్మికుల సంక్షేమం తమ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. నగరంలోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద 80 కొత్త బస్సులనుమంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని సంచలన నిర్ణయం తీసుకున్నామున్నారు. అన్ని బకాయిలు విడతాలవారిగా చెల్లిస్తామన్నారు. 100 శాతం ఆక్యుపెన్సీ దాటిందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తా మన్నారు. ఆర్టీసీ బస్టాండ్లలో శాంతిభద్రతలకు ఇబ్బంది కలుగకుండా మహిళలకు రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ నష్టాలను తొలగించేందుకు తాను చొరవ తీసుకుంటానని.. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి 1000 ఎలెక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తారని మంత్రి వెల్లడించారు.

## ఆరుకోట్లు దాటిన మహిళల
# ఉచిత ప్రయాణం

### - 80 కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్30:

ఇప్పటివరకు మహాలక్ష్మి పథకం ద్వారా 6 కోట్ల మహిళలు ప్రయాణిం చారని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ సంస్థను కాపాడుకోవడం, కార్మికుల సంక్షేమం తమ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. నగరంలోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద 80 కొత్త బస్సులనుమంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని సంచలన నిర్ణయం తీసుకున్నామున్నారు. అన్ని బకాయిలు విడతాలవారిగా చెల్లిస్తామన్నారు. 100 శాతం ఆక్యుపెన్సీ దాటిందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తా మన్నారు. ఆర్టీసీ బస్టాండ్లలో శాంతిభద్రతలకు ఇబ్బంది కలుగకుండా మహిళలకు రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ నష్టాలను తొలగించేందుకు తాను చొరవ తీసుకుంటానని.. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి 1000 ఎలెక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకానికి మంచి రెస్పాన్స్ వస్తోందని టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు టీఎస్‌ఆర్టీసీ కృషి చేస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.400 కోట్ల వ్యయంతో అధునాతనమైన 1050 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఇందులో 400 ఎక్స్ ప్రెస్, 512 పల్లె వెలుగు, 92 లహరి స్లీపర్ కమ్ సీటర్, 56 ఏసీ రాజధాని బస్సులున్నాయన్నారు. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలను హైదరాబాద్ సిటీలో 540, తెలంగాణలో ఇతర ప్రాంతాలకు 500 బస్సులను వాడకంలోకి టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం తెస్తోందని టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్, సీపీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు జాతీయ హోదా
# కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

బీ.నాగజ్యోతి కలిసి గిరిజన దేవతలను దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అమ్మవార్లను దర్శించుకోడం సంతోషంగా ఉందన్నారు. జాతరకు జాతీయ పండుగ హోదా కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని.. ఇది చేయగలిగిన అంశమేనని.. కష్టమైన అంశం కాదన్నారు. లక్షలాది మంది భక్తులు జాతరకు వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారన్నారు. ఇది లక్షాలాది మంది ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి కేంద్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళగా చెప్పుకునే మేడారం జాతర తెలంగాణలో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండడం అందరి అదృష్టమన్నారు. అలాంటి జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలని ఎంతో కాలంగా తాము డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, ఎంపీలు, మంత్రులు అనేక సార్లు ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేడారం జాతరను నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ ఏర్పడిన వెంటనే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రూ.100 కోట్ల మేర నిధులిచ్చి మొదటి జాతరకు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఆ తర్వాత ప్రతీ జాతరకు రూ.75 కోట్లు ఖర్చు చేస్తూ మంచి ఏర్పాట్లు చేశామని వివరించారు. గత జాతరకు దాదాపు 3,800 బస్సులను నడిపేలా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. అయితే, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం నేపథ్యంలో రద్దీ ఎక్కువగా ఉండి ఆయా రకాల గొడవలయ్యి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్న సందర్భాన్ని చూస్తున్నామని, ఈ క్రమంలో జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా బస్సులు నడిపించాలన్నారు. జాతరకు బస్సుల సంఖ్య పెంచాలని ప్రభుత్వానికి సూచన చేశారు. కాగా, గిరిజన విశ్వవిద్యాలయానికి కూడా బీఆర్ఎస్ ప్రతిపాదించిన విధంగానే కేంద్ర ప్రభుత్వం సమ్మక్క - సారక్క పేరు పెట్టడం అందరూ సంతోషించతగ్గ విషయమన్నారు. గిరిజన విశ్వవిద్యాలయానికి బీఆర్ఎస్ హయాంలో భూమి ఇవ్వడమే కాకుండా రూ.15 కోట్ల మేర నిధులు కూడా ఇచ్చామని గుర్తు చేశారు. రూ.850 కోట్ల వ్యయంతో యూనివర్సిటీని నెలకొల్పడంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల కృషి ఎంతో ఉందని చెప్పారు. బీఆర్ఎస్ కృషితో రామప్ప దేవాలయానికి యునెస్కో వారసత్వ సంపద హోదా లభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి మంచి ప్రదేశాలు ఉన్నప్పుడు మన ప్రాంతాన్ని చరిత్రలో మన జిల్లా, రాష్ట్రం పేర్లను గౌరవంగా చాటిచెప్పేందుకు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు.

# బోరు మోటార్‌ను తమ వ్యవసాయ పంటలకు వాడుకున్న బలిజపల్లి సర్పంచ్

**-జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు.**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 30:**
గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు వేసిన బోరు మోటార్ ను గ్రామ సర్పంచ్ తమ వ్యవసాయ పంట పొలాలకు మళ్ళించిందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు ఫిర్యాదు చేశారు. పెద్దమందడి మండలం బలిజపల్లి సర్పంచ్ జయంతి గత మూడు సంవత్సరాలుగా గ్రామానికి చెందిన బోరు మోటార్ ను తమ వ్యవసాయ పొలాలకు మళ్లించి అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఈనెల 27న కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వ నిధులతో వేసిన బోరు మోటార్ ను గ్రామ ప్రజల అవసరాన్ని తీర్చకుండా వ్యక్తిగత వ్యవసాయ పొలానికి మళ్లీ ఇచ్చినందుకు ఆమెపై చర్యలు తీసుకోవాలని అలాగే గ్రామ కార్యదర్శి హరీష్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఆయన కూడా పట్టించుకోలేదని వారిద్దరిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

**బోరు మోటారు ఉదంతం నా దృష్టికి రాలేదు**

**: హరీష్ కుమార్ రెడ్డి గ్రామ కార్యదర్శి**

గత 25 నుంచి 30 ఏళ్ల కింద వేసిన బోరు మోటారు కావడం వల్ల ఆ బోర్ దుర్వినియోగం అయినట్లు తన దృష్టికి రాలేదు. సర్పంచ్ జయంతి తన వ్యవసాయ పంట పొలాలకు మళ్లించిన విషయం తన దృష్టికి రాలేదు.గ్రామస్తులు తన దృష్టికి తెస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా చర్యలు తీసుకుంటాం.





# అయోధ్య ఎయిర్‌పోర్ట్‌కు మహర్షి వాల్మీకి పేరు పెట్టడం శుభసూచకం

- మహర్షి వాల్మీకి జయంతిని జాతీయ అధికారిక సెలవుదినంగా ప్రకటించాలి
- వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 30:**
అయోధ్య ఎయిర్‌పోర్టుకు 'మహర్షి వాల్మీకి ఎయిర్‌పోర్టు'గా నామకరణం చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ వాల్మీకి సంఘ ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కావలి బాలస్వామి నాయుడు తెలంగాణ వాల్మీకి సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గతంలో ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ అయోధ్య ధామ్'గా కొత్త పేరు ప్రకటించినప్పటికీ తిరిగి 'మర్యాద పురుషోత్తం శ్రీరామ్ అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయం'గా పేరు మార్పు చేసి నేడు కొత్తగా మహర్షి వాల్మీకి విమానాశ్రయాన్నిగా ప్రారంభించనున్న సందర్భంగా మోడీకి కృతజ్ఞతలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 22న జరుగుతున్న అయోధ్య రామ మందిర విగ్రహం ప్రతిష్ట భాగంలో అలాగే అయోధ్య రామమందిరంలో శ్రీమహర్షి వాల్మీకి మందిరాన్ని కూడా నిర్మించాలని కోరారు. వచ్చేనెల జరిగే పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వాల్మీకి బోయ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని జాతీయ సెలవు దినంగా అధికారికంగా ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వాల్మీకి సంఘం టౌన్ కార్యదర్శి ఎర్ర రవి నాయుడు , జిల్లా కార్యదర్శి బుసిరెడ్డి స్వామి, గణేష్ నాయుడు వాల్మీకి సంఘం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

- యాపర్ల, అయ్యవారిపల్లి గ్రామాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 30:**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పెబ్బేరు మండలంలోని యాపర్ల, అయ్యవారిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకం అందేలా స్థానిక నేతలతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి



చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఏ పథకానికి దరఖాస్తు చేసుకోవాలో వారిని అడిగి సమగ్ర వివరాలు దరఖాస్తులో పూరించాలని చెప్పారు. దరఖాస్తులు చేసుకునే వారికి నీడ ఉండేందుకు టెంట్లు వేయాలని తాగునీరు ఇతర వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు స్వాతి, చంద్రకళ, ఉపసర్పంచులు మద్దిలేటి, రామకృష్ణ, ఎమ్మెల్యే సమీప అనుచరుడు యాపర్ల రామ్ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మి ప్రత్యేక అధికారి ఈఈ మేఘారెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువ నాయకులు రంజిత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సత్యనారాయణ, వేణు, లక్ష్మణ్, రామచంద్రారెడ్డి, రమణ, శ్రీహరి రాజు, షాబుద్దీన్, యుగంధర్ రెడ్డి, రాజు, భరత్ రెడ్డి, సునీల్ కుమార్, రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, శేషన్న నాయుడు, కురుమూర్తి, ముకుందం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ

**భూత్పూర్ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 30:**
భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఏడవ వార్డు మున్సిపాలిటీ ఇన్చార్జి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలను అర్హులైన నిరుపేదలందరూ ఉపయోగించుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆరు గ్యారెంటీ ల పథకాల కోసం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత, మున్సిపాలిటీ సిబ్బంది సాజిద్, రాజేష్, ఆర్ పి అమృత, ఆశ వర్కర్, అంగన్వాడి సిబ్బంది లు తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 30:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని హరిపిరాల, సోమారపుకుంట, గోపల గిరి గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జెడ్పి సిఓ రమాదేవి, స్థానిక తహసిల్దార్ వినోద్ కుమార్ తో కలిసి ఎంపీపీ, జెడ్పీటీసీలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజా పాలనలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.పేదలకు వరం అభయహస్తం పథకాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. ప్రజాపాలన సభల్లో దరఖాస్తు ఇవ్వ లేక పోయిన వారు జనవరి 6వ తేదీ తర్వాత తహసిల్దార్



కార్యాలయాల్లో అందజేసి రశీదులు పొందాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెలా మహిళలకు రూ.2500, అదేవిధంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.500కు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు అందించనున్నట్లు వివరించారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి నెలా కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత, చేయూత పథకం ద్వారా వృద్ధులకు నెలకు రూ.4వేల పింఛన, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కె అంకూస్, ఆయా గ్రామాల సర్పంచులు రావుల మమతారెడ్డి, బానోత్ యాకమ్మ కిషన్ నాయక్, శ్రీనివాసరావు,చర్లపాలెం ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి గ్రామ కార్యదర్శులు





దేవయ్య,రాజు,ఐకెపి సీసీ వెంకటయ్య,స్థానికులు కొండ వెంకన్న,బానోతు రాజ్ కుమార్,వెంకన్న, వివిధ శాఖల సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై నజర్

- నగరంలో ఫ్లై ఓవర్ల మూసివేత
- ప్రమాదాల నివారణకు చర్యలు

**ఎస్ఆర్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్ 30:**
న్యూఇయర్ వేడుకల నగరంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా ప్రమాదాలు జరక్కుండా చర్యలకు ఉపక్రమించారు. ఫ్లై ఓవర్లను మూసివేస్తున్నారు. డ్రంకన్ డ్రైవ్ కొనసాగుతుందని ప్రకటించారు. హోటళ్లు, పబ్‌ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాల వినయోగం జరక్కుండా నిఘా పెట్టారు. మఫ్టీల్లో అనుసరిస్తున్నారని సమాచారం. ఈ క్రమంలో డ్రగ్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన పోలీసులు భారీగా తనిఖీలు చేపట్టారు. కొత్త సంవత్సర




వేడుకల్లో పబ్బులపైనా నిఘా పెట్టారు. ఈవెంట్లకు అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్న ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్.. డ్రగ్స్ పై దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నారు. 31న రాత్రి ఈవెం ట్లలో డ్రగ్స్ సరఫరా అయ్యే అవకాశం ఉందని ఇంటలిజెన్స్ వర్గాలు హెచ్చరించిన నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ నిఘా పటిష్టం చేసింది. పర్మిషన్ ఇచ్చిన ఈవెంట్ల దగ్గర టాస్క్‌ఫోర్స్ నిఘా పెంచు తున్నారని సమాచారం. అయితే వేల సంఖ్యలో పర్మిషన్లు ఇస్తుండడం, ఆ స్థాయిలో సిబ్బందిని నియమించే పరిస్థితి లేదన్న వాదనలు ఉన్నాయి. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ పబ్‌లు, ఇతర బార్లపైనే ప్రధానంగా దృష్టి పెడుతు న్నది. ఇకపోతే మద్యం అమ్మకాలు పెరిగే అవకా శం ఉంది. 31న నైట్ పార్టీలు నిర్వహించేందుకు ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థలకు ఎక్సైజ్ శాఖ పర్మిషన్ ఇస్తోంది. మరోవైపు ఈవెంట్లలో లిక్కర్ వినియోగంపైనా వివరాలు తీసుకుంటోంది. మొ త్తంగా పోలీస్‌శాఖ నేటినుంచి జనవరి 1 వరకు అప్రమత్తంగా ఉందని పోలీస్ అధికారులు తెలిపారు.

# ముఖ్యమంత్రి వెటకారం సరికాదు

వాహనాలను కొని దాచుకోలేదు
భద్రత అంతా ఇంటిలిజెన్స్ చూస్తుంది
కాన్వాయ్ క్రూజర్లపై మీడియాతో ఎమ్మెల్సీ కవిత

**ఎస్ఆర్ న్యూస్, ములుగు-డిసెంబర్30:**
ముఖ్యమంత్రి, మంత్రుల భద్రతను ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం చూస్తుందని, ముప్పును బట్టి భద్రతను కేటాయిస్తారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాన్వాయ్‌ని భద్రతకు అనుగుణంగా ఎలా, ఎక్కడ తీర్చిదిద్దాలన్నది పోలీసులు ఎప్పుడూ రహస్యంగానే ఉంచుతారని, అవసరమైనప్పుడు తీసుకొచ్చి కాన్వాయ్‌ని వినియోగిస్తారన్నారు. భద్రత విషయంలో రాజకీయ నాయకుల పాత్ర ఉండదని స్పష్టం చేశారు. గత పదేళ్లలో తనకు ఇంత భద్రత, అంత భద్రత ఉండాలని కేసీఆర్ కోరలేదని, పోలీసులే అవసరమైనంత భద్రత కల్పించారని ప్రస్తావించారు. అయితే, దాన్ని పెద్ద అంశంగా చేసి వాహనాలను విజయవాడలో దాచిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెటకారంగా మాట్లాడడం ఆయన గౌరవాన్నే తగ్గిస్తుందని అన్నారు. సీఎం వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. కాళేశ్వరం అంశంపై స్పందిస్తూ.. ఈ అంశంపై తమ పార్టీ వైఖరిని ఇప్పటికే వెల్లడించిందన్నారు. దర్యాప్తు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం దర్యాప్తు నివేదిక రాకముందే మంత్రులు ఇలా మాట్లాడడం సరికాదన్నారు. సింగరేణి ఎన్నికలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఆ ఎన్నికల్లో పోటీ చేయొద్దని పార్టీ ఒక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆ విషయాన్ని బాహాటంగానే ప్రకటించామని గుర్తు చేశారు. సింగరేణి సంస్థ ఎదుగుదల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక మంచి కార్యక్రమాలు చేసింది కాబట్టి ఆత్మప్రబోధానుసారం ఓట్లు వేయాలని తాము పిలుపునిచ్చామని చెప్పారు. కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాన్ని కాకుండా సీపీఐ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీని కార్మికులు గెలిపించుకున్నారన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి టీబీజీకేఎస్ నాయకులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పోటీలో లేము కాబట్టే ఈ రకమైన ఫలితాలు వచ్చాయని, కానీ పోటీలో ఉండి ఓడిపోయినట్లు పలు పత్రికలు రాశాయని, పోటీ లేని వాళ్లం ఎలా ఓడిపోయారన్నది వాళ్లే ఆలోచించుకోవాలని సూచించారు.

# కొత్త వేరియంట్‌తో అప్రమత్తత అవసరం

- ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలి
- న్యూ ఇయర్, పండగల వేళ భౌతికదూరం పెరగాలి

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-డిసెబర్30:**
దేశంలో ఇప్పటికైతే ప్రమాదం లేదు. కొత్త వేరియంట్ జెఎన్-1 వన్ విస్తరిస్తున్న వేళ..పార్టీలు, పండగల్లో అప్రమత్తంగా ఉండడం అవసరం. ఏమీకాదులేదని అనుకుంటే.. భరోసాగా ఉంటామంటే కుదరదు. గతానుభవాలతో ప్రజలు ఎవరికి వారు జాగ్రత్తలు పాటించాల్సిందే. వచ్చే కొన్ని రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కరోనా కేసులు పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. కొవిడ్ కేసులు ఉధృతమవుతున్నా.. ఈ సంఖ్య తక్కువే అయినా గత ప్రమాద కాలాన్ని గుర్తించాలి. కొత్త వేరియంట్ భయాల నేపథ్యంలో ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కాపాడేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలి. గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని మరింత పటిష్టంగా కార్యాచరణ చేయాలి. పేదలకు ఆహారధాన్యాలతో పాటు, వైద్యం కోసం పటిష్ట ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు పనులు లేకుంటే..బయటకు వెళ్లకుంటే వచ్చే పరిస్థితి ఇదే. మరోమారు లాక్‌డౌన్ ఆందోళనలు అప్పుడే ప్రచారం అవుతున్నాయి. పలు నివేదికలు చాలా ప్రమాదకరమైన వేరియంట్ ఏమికాదనీ, వ్యాప్తి అధికంగా ఉన్నా.. రోగిపై ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొంటున్నాయి. కేరళలో ఈ వేరియంట్ వ్యాప్తి అత్యంత వేగంగా కొనసాగుతోంది. దీంతో కొత్త కరోనా వైరస్ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.ఈ అప్రమత్తంగా ఉండాలనీ, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో దేశంలో మరోమారు ఆస్పత్రులను బలోపేతం చేయాలి. కొత్త వేరియంట్‌కు అనుగుణంగా ఔషధాలను సిద్ధం చేయాలి. ఆక్సిజన్ సిలిండర్లను సిద్ధం చేయాలి. ప్రజలకు ధనరూపంలో కూడా అసవరమైన చర్యలకు ఉపక్రమించాలి. రాష్ట్రాలతో కలసి సమన్వయంతో ముందుకు సాగాలి. కేవలం హెచ్చరికలు చేసి ఊరుకుంటే సరిపోదు. పండగలు వస్తున్నందున ..న్యూ ఇయర్ వేడుకల సందర్భంలోనూ అప్రమత్తంగా ఉండేలా ఆంక్షలు విధించాలి. విచ్చలవిడిగా ప్రజలు గుమిగూడకుండా చేయాలి. ప్రజలను నిరంతరం చైతన్యం చేసేలా కార్యక్రమాలను రూపొందించాలి. అప్పుడే ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకోగలం. అలాగే ప్రజలు కూడా ఎవరికి వారు జాగ్రత్తలు పాటిస్తేనే వ్యాప్తి జరగదని గు÷-తించాలి. కరోనా వైరస్ కొత్త రూపాలను సంతరించుకుంటూ వేరియంట్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా అందుకు తగ్గట్లుగా మన శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పౌష్టికాహారంతో పాటు, జాగ్రత్తలు కూడా అవసరమేనని అన్నారు. దీని కారణంగా, కరోనా కారణంగా మరణాల సంఖ్య రోగుల ఆసుపత్రిలో చేరే సంఖ్యలను కూడా తగ్గిస్తుందని స్పష్టం చేశారు. వేగంగా పెరుగుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత కొత్త స్థాయిలకు చేరుకోలేదన్నారు. అదే సమయంలో, చాలా మంది తేలికపాటి చికిత్సతో కోలుకుంటున్నారని అన్నారు. వ్యాక్సిన్‌లు రక్షణగా ఉన్నాయని నిరూపిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్ అవసరం పెరగడం లేదు. ఇది శుభసూచకమని తెలిపారు.



# సచిన్ రికార్డ్‌ను బ్రేక్ చేసిన విరాట్ కోహ్లీ

సౌతాఫ్రికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 38 పరుగులతో చెలరేగిన కింగ్ కోహ్లీ రెండో ఇన్నింగ్స్‌లో 76 పరుగులతో రెచ్చిపోయాడు. పరుగులతో విరాట్ కోహ్లీ దక్షిణాఫ్రికాలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అలాగే, ఈ మ్యాచ్‌లో మొత్తం 114 పరుగులతో విరాట్ కోహ్లీ 2023లో 2000ం పరుగులు పూర్తి చేశాడు. దీంతో ఒక్క ఏడాదిలో 2 వేలకు పైగా పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో విరాట్ కోహ్లీ మొత్తం 114 పరుగులు చేసి ప్రత్యేక రికార్డు సృష్టించాడు. అలాగే, సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టడం విశేషం. గతంలో, ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది. దక్షిణాఫ్రికాలో 38 మ్యాచ్‌లు ఆడిన సచిన్ 6 సెంచరీలతో మొత్తం 1724 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ రికార్డును కింగ్ కోహ్లీ బద్దలు కొట్టాడు.విరాట్ కోహ్లీ దక్షిణాఫ్రికాలో ఇప్పటి వరకు మొత్తం 29 మ్యాచ్‌లు ఆడాడు. ఈసారి 5 సెంచరీలతో 1750లి పరుగులు సేకరించాడు. దీంతో హరినార్ గడ్డపై అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.అలాగే, ఈ మ్యాచ్‌లో మొత్తం 114 పరుగులతో విరాట్ కోహ్లీ 2023లో 2000ం పరుగులు పూర్తి చేశాడు. దీంతో ఒక్క ఏడాదిలో 2 వేలకు పైగా పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.గతంలో ఈ రికార్డు శ్రీలంక కుమార సంగక్కర పేరిట ఉండేది. సంగక్కర ఒక సంవత్సరంలో 6 సార్లు 2 వేలకు పైగా పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు.ఇప్పుడు కింగ్ కోహ్లీ 7వ సారి ఏడాదిలో 2000 పరుగులు పూర్తి చేశాడు. దీంతో క్రికెట్ చరిత్రలో ఏడాది వ్యవధిలో 7 సార్లు 2000ం పరుగులు చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు.

## షమీ స్థానంలో అవేశ్ ఖాన్!

జనవరి 3 నుంచి కేప్‌టౌన్‌లో దక్షిణాఫ్రికాతో జరగనున్న రెండో టెస్టుకు భారత జట్టులో బీసీసీఐ మార్పు చేసింది. సీనియర్ పేస్ బౌలర్ మహమ్మద్ షమీ స్థానంలో అవేశ్ ఖాన్‌ను తీసుకుంది. తొలి టెస్టులో షమీ ఆడలేదు. అయితే ముందుగా రెండో టెస్టుకు అతన్ని ఎంపిక చేశారు. అయితే చీలమండ గాయం కారణంగా షమీ ఇంకా జట్టుతో కలవలేదు. దీంతో షమీ స్థానంలో అవేశ్ ఖాన్‌కు బీసీసీఐ చోటు కల్పించింది. మొహ్మద్ షమీని దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపిక చేశారు. అయితే సిరీస్ ప్రారంభమయ్యే సమయానికి అతడు ఫిట్‌నెస్‌ను నిరూపించుకోలేకపోయాడు. పూర్తి ఫిట్‌నెస్ కోసం బీసీసీఐ ఎదురుచూడడంతో.. సెంచూరియన్‌లో జరిగిన తొలి టెస్టుకు షమీ దూరమయ్యాడు. ఫిట్‌నెస్ లేకపోవడంతో రెండో టెస్టుకు కూడా అతడు దూరమయ్యాడు. దీంతో అతని స్థానంలో అవేశ్ ఖాన్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. అవేష్ ఇప్పటివరకు 38 ఫస్ట్‌క్లాస్ గేమ్‌లలో 22.65 సగటుతో 149 వికెట్లు తీశాడు. టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడాడు.

**రెండో టెస్టు కోసం భారత జట్టు ఇదే:**
రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మొహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ కృష్ణ, కేఎస్ భరత్, అభిమన్యు ఈశ్వరన్, అవేశ్ ఖాన్.




### రెండో టెస్ట్ నుంచి

## గెరాల్డ్ కోయెట్జీ ఔట్..!



భారత్‌తో జరుగుతున్న 2వ టెస్టు మ్యాచ్‌కు ముందు దక్షిణాఫ్రికా జట్టుకు షాక్ తగిలింది. ఆ జట్టు కీలక బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ రెండో టెస్టు మ్యాచ్‌కు అందుబాటులో లేడు. సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ గ్రౌండ్‌లో జరిగిన మొదటి టెస్ట్‌లో మూడవ రోజు, జెరాల్డ్ పెల్విక్ ఇన్‌ఫ్లమేషన్‌తో బాధపడ్డాడు. ఇప్పుడు ఈ సమస్య తీవ్రరూపం దాల్చడంతో కేప్ టౌన్ వేదికగా జరగనున్న 2వ టెస్టు మ్యాచ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. తొలి టెస్టు మ్యాచ్‌లో మొత్తం 21 ఓవర్లు బౌలింగ్ చేసిన గెరాల్డ్ 1 వికెట్ మాత్రమే తీయగలిగాడు. అయితే, బ్యాటర్లను ఇబ్బంది పెట్టడంలో టీమ్ ఇండియా సఫలమైంది. ఇప్పుడు సిరీస్ విజయంలో కీలకమైన 23 ఏళ్ల యువ పేసర్ గెరాల్డ్ కోయెట్జీ మ్యాచ్‌కు ముందే నిష్క్రమించడం దక్షిణాఫ్రికా జట్టుకు ఎదురుదెబ్బ తగలనుంది. తొలి టెస్టు మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన కెప్టెన్ టెంబా బావుమా రెండో టెస్టు మ్యాచ్‌కు కూడా అందుబాటులో లేడు. డీన్ ఎల్గర్ లేకపోవడంతో దక్షిణాఫ్రికాకు నాయకత్వం వహించే అవకాశం ఉంది.దక్షిణాఫ్రికా-భారత్ మధ్య జనవరి 3 నుంచి రెండో టెస్టు ప్రారంభం కానుంది. కేప్ టౌన్ లోని న్యూలాండ్స్ మైదానంలో జరగనున్న ఈ మ్యాచ్ టీమ్ ఇండియాకు కీలకం. ఎందుకంటే 2 మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో విజయం సాధించింది. బుధవారం నుంచి ప్రారంభమయ్యే రెండో మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే టీమిండియా 1-1తో సిరీస్‌ను సమం చేయగలదు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా డ్రా చేసుకున్నా 1-0తో సిరీస్‌ని కైవసం చేసుకోవచ్చు. అలా కేప్ టౌన్ వేదికగా జరగనున్న 2వ టెస్టు మ్యాచ్ టీమిండియాకు డూ ఆర్ డై మ్యాచ్ గా మారింది. భారత టెస్టు జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్ , జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), పర్దీష్ కృష్ణ, అభిమన్యు ఈశ్వరన్. దక్షిణాఫ్రికా జట్టు: డేవిడ్ బెడింగ్‌హామ్, నాంద్రే బెర్గర్, ఐడెన్ మార్క్‌రామ్, వియాన్ ముల్డర్, కగిసో రబాడ, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరెన్నే, టోనీ డి జోర్జి, డీన్ ఎల్గర్, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, లుంగి ఎన్‌గిడి, కీగన్ పీటర్సన్.

## రెండేళ్ల కష్టమే ..మా డెవిల్

### హీరో నందమూరి కళ్యాణ్ రామ్

నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ ’డెవిల్’. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్‌లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకనిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ స్థాయిలో విడుదలైన ఈ సినిమా మంచి స్పందననే రాబట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ ‘మా ’డెవిల్’ సినిమాను పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. అందరికీ రుణపడి ఉంటాను. సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ అంతా బావుంటుంది. కాబట్టి సినిమా సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. రెండేళ్ల కష్టమే మా ’డెవిల్’ చిత్రం. 1940 బ్యాక్‌డ్రాప్ చేయటం అంత సులభం కాదు. శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారు. ఈ సినిమా స్టార్ట్ చేసిన కొన్ని రోజులకు సౌందర్ రాజన్‌గారికి గుండె ఆపరేషన్ జరిగింది. డాక్టర్స్ మూడు నాలుగు నెలలు రెస్ట్ అవసరం అని చెప్పినా పదెనిమిది రోజుల్లోనే సెట్స్‌లోకి అడుగు పెట్టేశారు. ఇది సినిమాపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. మా ప్రొడ్యూసర్ మరియు డైరెక్టర్ అయిన అభిషేక్ నామా.. బ్జడెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టి మంచి ప్రొడక్షన్ వేల్యూస్‌తో అద్భుతంగా డైరెక్ట్ చేశారు. వాసుగారు, మోహిత్, నవీన్ అందరూ మిగతా ప్రొడక్షన్ వ్యవహారాలను చక్కగా డీల్ చేశారు. టీమ్ అంతా ఎంతో కష్టపడ్డాం. ’బింబిసార’ రేంజ్ డైలాగ్స్ వస్తాయా అని అనుకున్నాను. కానీ ’డెవిల్’ సినిమా డైలాగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ ఇచ్చారు. కథ, స్క్రీన్‌ప్లేను అందరూ అభినందిస్తున్నారు. మా ఆర్ట్ డైరెక్టర్ గాంధీగారు ఎక్సలెంట్ సెట్ వేశారు. నా సినిమాల్లో ’డెవిల్’ బెస్ట్ సెట్స్‌తో చేశాం. వెంకట్ మాస్టర్ యాక్షన్ సీక్వెన్సులను అద్భుతంగా చేశారు. ఎడిటర్ తమ్మిరాజుగారితో ’పటాస్’ నుంచి మంచి అనుబంధం ఉంది. ఇప్పటికీ అదే అనుబంధం కొనసాగుతోంది. మా కాస్ట్యూమ్ డిజైనర్ రాజేష్ చాలా రీసెర్చ్ చేసి సినిమాలో కొత్త ఫీల్‌ను తీసుకొచ్చారు. కాస్ట్యూమ్స్‌ను ఇటలీ నుంచి తీసుకొచ్చారు. ప్రతీ సీన్ కొత్తగా అనిపించింది. ఇక నటీనటుల విషయానికి వస్తే షఫీగారు చాలా ముఖ్యమైన పాత్రలో నటించారు. ఇంకా సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ సహా అందరికీ థాంక్స్. హర్షవర్ధన్ సంగీతం ఎలా ఇస్తారోనని అనుకున్నాను. ఎందుకంటే ఈ సినిమాకు బ్యాగ్రౌండ్ స్కోర్ మెయిన్ పిల్లర్ హర్ష ఎలా ఇస్తాడోనని అనుకున్నాను. అయితే దర్శక నిర్మాత అభిషేక్ గారు నమ్మకంతో ముందుకెళ్దామని నాకు చెప్పారు. యానిమల్‌తోనూ తను మరో సక్సెస్ కొట్టారు.. తనకు థాంక్స్. శ్రీకాంత్ విస్సా చాలా మంచి కథను అందించారు. త్వరలో ’డెవిల్ 2’ కూడా ఉంటుంది. కారైకుడిలో ’డెవిల్’ షూట్ చేస్తున్నప్పుడు శ్రీకాంత్ ’డెవిల్ 2’ ఐడియా చెప్పారు. నాకు బాగా నచ్చిందని అన్నారు.




## అభిమానులే నా హృదయ స్పందన

### నటి నయనతార మనోగతం

దేశీయ సినిమాలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికల్లో నయనతార ఒకరు. దక్షిణాది అభిమానులు ఆమెను లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణిస్తారు. వాణిజ్య చిత్రాల కథానాయికగానే కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు అనంతర కాలంలో పంథా మార్చుకుంది. మహిళా ప్రధాన చిత్రాల ద్వారా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది. ఈ భామ సినీరంగంలో ఇరవై ఏండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులకు సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపింది. ’అభిమానులే నా హృదయ స్పందన. నన్ను నడిపించిన శక్తి మీరే. కెరీర్‌లో అపజయాలు ఎదురైన ప్రతీసారి చేయూతనందించి నాలో నైతిక ?స్థైర్యాన్ని నింపారు. మీవల్లే ఈ ఇరవైఏండ్ల ప్రయాణం సాధ్యమైంది. మీ అందరి ఆనందాన్ని ఈ రోజు నేను సెలబ్రేట్ చేసుకుంటున్నా. మీ ప్రేమ, ఆదరణ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా’ అని నయనతార ట్విట్టర్ పోస్ట్‌లో పేర్కొంది. దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నయనతార..’జవాన్’ చిత్రం ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి అక్కడ కూడా భారీ విజయాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం నయనతార తమిళంలో అన్నపూరాణి, టెస్ట్, మన్నన్‌గట్టి సిన్స్ 1960 చిత్రాల్లో నటిస్తున్నది.






## సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం

కుర్చీ మడతపెట్టి..పాట సూపర్

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ గుంటూరు కారం. ఎస్ఎస్ఎంబీ 28గా వస్తోన్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రానున్న జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ’కుర్చీ మడతపెట్టి’ అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రోమో చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఘాటెక్కిస్తూ.. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదని అభిమానులు అనుకుంటున్నారు. అయితే ఈ పాట ఇంత రేంజ్‌లో సక్సెస్ అవ్వడానికి కారణం కుర్చీ తాత. కుర్చీ తాత సరదాకి ’కుర్చీ మడతపెట్టి’ అనే డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ఈ డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యింది. ఇక ఈ డైలాగ్‌ను హుకప్ లైన్ గా తీసుకుని రామజోగయ్య శాస్త్రి గుంటూరు కారంలో ఏకంగా ఒక పాటనే రాశాడు. అయితే తన డైలాగ్‌ను గుంటూరు కారం సాంగ్‌లో పెట్టడంపై తాజాగా కుర్చీ తాత స్పందించాడు. గుంటూరు కారంలో నా డైలాగ్‌తో రాసిన పాటను మహేశ్‌బాబు పాడి డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అంత గొప్ప నటుడు నా డైలాగ్ లు పాట రూపంలో చేసి డాన్స్ చేయడం సంతోషంగా అనిపించింది. నేను అభిమానులకు ఒక్కటే చెప్పాలనుకుంటున్న జనవరి 12 నాడు గుంటూరు కారం రిలీజ్ అవుతుంది. ఇంకా సినిమా విడుదలకు రెండు వారలు టైం ఉంది. ఒకవేళ నాకు అవకాశం ఇస్తే మహేష్ బాబుతో ఆ పాటలో ఒక్క చరణానికి అన్న డ్యాన్స్ చేస్తా అంటూ కుర్చీ తాత చెప్పుకోచ్చాడు.

## శ్రీలంక టీ20 టీమ్‌కి కొత్త కెప్టెన్‌గా వనిందు హసరంగ



ఈ ఐపీఎల్ మినీ వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వనిందు హసరంగాను విడుదల చేసింది. దీని ప్రకారం వేలంలో రూ.1.5 కోట్ల బేస్ ప్రైస్ తో బరిలోకి దిగిన లంక స్పిన్నర్ ను సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. కాగా, జనవరిలో జింబాబ్వేతో జరిగే టీ20 సిరీస్ ద్వారా శ్రీలంక జట్టుకు వనిందు హస్రంగ కెప్టెన్‌గా అరంగేట్రం చేసే అవకాశం ఉంది. శ్రీలంక టీ20 టీమ్‌కి కొత్త కెప్టెన్‌గా వనిందు హసరంగ కనిపించనున్నాడు. గతంలో కెప్టెన్ గా ఉన్న దసున్ షనకను కెప్టెన్సీ నుంచి తప్పించాలని శ్రీలంక క్రికెట్ బోర్డు నిర్ణయించిందని, అతడి స్థానంలో హసరంగను ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఆశ్చర్యకరంగా వనిందు హసరంగ గత ఆగస్టు నుంచి శ్రీలంక తరపున ఏ మ్యాచ్ కూడా ఆడలేదు. లంక ప్రీమియర్ లీగ్ సందర్భంగా గాయపడిన హసరంగ ఆసియా కప్, వన్డే ప్రపంచకప్‌లకు దూరమయ్యాడు. ఇప్పుడు వనిందు హసరంగ కెప్టెన్‌గా జట్టులోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ ప్రకారం జనవరిలో జింబాబ్వేతో జరిగే టీ20 సిరీస్ ద్వారా శ్రీలంక జట్టుకు వనిందు హస్రంగ కెప్టెన్‌గా అరంగేట్రం చేసే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో శీలంక మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ20 ప్రపంచకప్ కూడా జూన్ 4 నుంచి ప్రారంభం కానుంది. అందువల్ల టీ20 ప్రపంచకప్‌లోనూ శ్రీలంక జట్టుకు ఆల్‌రౌండర్ వనిందు హసరంగ నాయకత్వం వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఐపీఎల్ మినీ వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వనిందు హసరంగను విడుదల చేసింది. దీని ప్రకారం వేలంలో రూ.1.5 కోట్ల బేస్ ప్రైస్ తో బరిలోకి వచ్చిన లంక స్పిన్నర్ ను సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. అది కూడా రూ.1.5 కోట్ల ధరకే దక్కించుకుంది. అంటే హసరంగకు ఆర్సీబీ ఫ్రాంచైజీ ఇచ్చిన మొత్తం రూ.10.75 కోట్లు. ఇప్పుడు శ్రీలంక స్పిన్ ఆల్ రౌండర్‌ను %హా=ూ% ఫ్రాంచైజీ కేవలం రూ. 1.5 కోట్లకు కొనుగోలు చేసింది.